RNI REG.NO. TELTEL/2021/83468

# R. REPUBLIC HINDUSTAN — రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER
( NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

## 17 మంది బాలబాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు

2వ పేజీలో...



న్యూఢిల్లీ : 17 మంది బాలబాలికలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని సాంస్కృతిక కేంద్రంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఆర్ట్, సంస్కృతి, ధైర్యం, ఆవిష్కరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ , సామాజిక సేవ, పర్యావరణం వంటి ఏడు విభాగాల్లో వారు సాధించిన అసాధారణ విజయాలకు ఈ అవార్డు వరించింది. అవార్డు గ్రహీతలందరికి రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి పట్ల యావత్ దేశం, సమాజం గర్విస్తోందని అన్నారు.



## ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలు ఇక చరిత్రే..

2వ పేజీలో...

### టాలీవుడ్ ప్రతినిధులకు తేల్చి చెప్పిన రేవంత్

హైదరాబాద్ : ఇక టికెట్ల ధరల పెంపు , బెన్ ఫిట్ షోలు చరిత్ర అని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని అసెంబ్లీలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని.. మీరు కూడా దానికి ఫిక్స్ అయిపోవాలని.. ఇక నుంచి ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. వివిధ చిత్ర పరిశ్రమ సమస్యలపై చర్చించేందుకు టాలీవుడ్ ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి రేవంత్ తో నేడు భేటి అయ్యారు.. ఈ సమావేశంలో సినీ పరిశ్ర మ నుంచి దిల్ రాజు , అల్లు అరవింద్, మురళీ మోహన్, నాగార్జున, త్రివిక్రమ్, హరీష్ శంకర్, కొరటాలశివ, వశిష్ఠ, సాయిరాజేష్, సి.కల్యాణ్, వెంకటేశ్ , నితిన్ , కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్న లగడ్డ వంశీపైడిపల్లి, అనిల్ రావిపూడి, బోయ పాటి శీను, వీరశంకర్ , హరీశ్ శంకర్ , ప్రశాం త్ వర్మ, సాయి రాజేశ్, వశిష్ట సురేష్ బాబు, సుధాకర్ రెడ్డి, గోపి ఆచంట, శ్యాంప్రసాద్ రెడ్డి, బీవీఎస్ ప్రసాద్ , కె.ఎల్ నారాయణ, మైత్రీ రవి, నవీన్ తదితరులు హాజరయ్యారు..



2వ పేజీలో...

## అదిలాబాద్ జిల్లాల్లో పులి భయం..

అదిలాబాద్, డిసెంబర్ 26, : తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది పెద్ద పులి. గత నెల రోజులుగా పులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ దగ్గర మహిళపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పులి దాడితో మరోసారి సరిహద్దు గ్రామాల్లో అలజడి మొదలైంది. కవీట్ పేట్ లో సంచరిస్తున్న పెద్ద పులి కొమురంభీమ్ జిల్లాలో పశువులపై దాడి చేసిన పెద్ద పులిగా భావిస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. సరిహద్దు గ్రామాల్లో పెద్ద పులి కోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖ సిబ్బంది గాలిస్తున్నారు.



12వ పేజీలో...

## మహా కుంభమేళాలో మోడీ, యోగిలపై దాడిచేస్తాం..

### ఉగ్రవాది పన్నూ వార్నింగ్

ఢిల్లీ,: ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి బరితెగించాడు. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లో ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేసినందుకు ప్రతీకారం తీర్చుకుంటామని వార్నింగ్ ఇచ్చాడు. మహా కుంభమేళా సందర్భంగా ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగిలపై దాడి చేస్తామన్నాడు.



2వ పేజీలో...

## ఇండియాల కూటమిలో భగ్గుమన్న విభేదాలు

### ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 : ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.



## కామారెడ్డి జిల్లాలో కలకలం

2వ పేజీలో...

- ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి
- చెరువులో మృదేహాల గుర్తింపు..ముమ్మర దర్యాప్తు

కామారెడ్డి,డిసెంబర్26 :పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి.



## అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 26 : సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.

2వ పేజీలో...



## సరికొత్త ఒరవడిని క్రియేట్ చేసిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 26: తెలంగాణ రాష్ట్రంలో ఏడాది క్రితం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఏదో ఒక విధం గా పేద ప్రజలకు సంక్షేమ పథకా లను అమలు చేస్తూ.. సరికొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. వారి పురో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు సమాజంలో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఎంత వివక్షకు గురవుతారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే వారికి ఉపాధి కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఇది అన్ని వర్గాల ప్రజల నుంచి మెచ్చుకోలను పొందుతోంది. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో రేవంత్ రెడ్డి ఈ పని మొదలుపెట్టారు. సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ సహకారంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. అందులో ట్రాన్స్ జెండర్లకు, దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తూ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## ఏజెన్సీ ప్రాంతాలపై పవన్ ఫోకస్

**విశాఖపట్టణం, డిసెంబర్ 26:** పవన్ కళ్యాణ్ 2014 ఎన్నికలకు ముందు జనసేనను స్థాపించినప్పుడు ఈ పార్టీ ఉంటుందా.. ప్రజారాజ్యం పార్టీలో లాగా కాలగర్భంలో కలిసిపోతుందా? అనే అనుమానాలు చాలామందిలో తలెత్తాయి. కానీ జనసేనానిని రాజకీయాల్లో తన బలమేంటో చూపించుకోవడానికి ఎన్నో ఒడిదుడుకులు చవి చూశారు. జనసేన పార్టీ స్థాపించినప్పుడు టీడీపీ, బీజేపీ కూటమికి 2014 ఎన్నికల్లో మద్దతు ఇచ్చి పోటీ చేయకుండా ప్రభుత్వ ఏర్పాట్లులో కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి దారుణంగా దెబ్బతిని, ఒంటరిపోరుకు తన బలం సరిపోదని అర్థం చేసుకున్నారు. 2024 ఎన్నికలకు ముందు కూటమి ఏర్పాటుకు తానే ముందుండి చొరవ తీసుకున్నారు. టీడీపీ, బీజేపీలతో పొత్తు సెట్ చేయడమే కాదు 151 యొక్క సీట్లతో గెలిచామన్నా వైసీపీ గర్వాన్ని అణచివేశారు .. 2024 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైట్ రేట్ సాధించిన జనసేన అధినేత ఇప్పుడు డిప్యూటీ సీఎం గా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఎన్నికల సమయంలో తానిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో పడ్డారు .. పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని అత్యంత మారుమూల ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ పర్యటించి ..

COMBO OFFER Two Websites at Just ₹9999/-
• Responsive website • CMS E-PAPER • MAIN WEBSITE • AI AUTOMATIC CONTENT WRITER • EARN MONEY WITH GOOGLE ADSENSE at Just ₹9999/- 8985614333 Powered by WEB39.IN

# ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలు ఇక చరిత్రే..



మొత్తం సినీ పరిశ్రమ నుంచి 36 మంది సభ్యులు పాల్గొనగా వారిలో. 12 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. ఇక ప్రభుత్వం తరుపున రేవంత్ తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కాగా, మెగాస్టార్ చిరంజీవి విదేశాలలో ఉండటంతో ఈ బేటికి హాజరుకాలేకపోయినట్లు సమాచారం.**ఇవి మా ప్రతిపాదనలు..:** ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వివిధ ప్రతిపాదనలు సినీ పరిశ్రమ ప్రతినిధుల ముందు రేవంత్ ఉంచారు. యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్‌కు సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో సినిమా హీరో. హీరోయిన్ లు పాల్గొనాలని ప్రతిపాధించారు..ఇక కొత్తగా విధించే టికెట్ల ధరలపై విధించే సెస్‌ను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కి వినియోగిస్తామని పేర్కొన్నారు.. అలాగే ఇకపై సినీ ర్యాలీలు నిషేధిస్తామని పేర్కొంది.. కులగణన సర్వేపై ప్రచారానికి ముందుకు రావాలని కోరింది ప్రభుత్వం టిక్కెట్ ధరలు, బెన్ ఫిట్ షోలు, అదనపు షోలపై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేమని అంటూ ప్రస్తుతానికి టికెట్ ధరలు, బెన్ ఫిట షోల విషయంలో అసెంబ్లీలో తాను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానని రేవంత్ చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని కూడా స్పష్టం చేశారు . ఇక నుంచి సినిమా హీరోలు, హీరోయిన్స్ తోపాటు.. సినీ ఇండస్ట్రీలోని వారు తమ భద్రత విషయంలో తీసుకుని బౌన్సర్లపైనా సీరియస్ గా ఉంటామని.. అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే అని తేల్చేశారు సీఎం రేవంత్.

**మొదటిపేజీ తరువాయి...**

సినీ పెద్దలకు సినిమా చూపెట్టిన రేవంత్: ఎప్పుడు లేని విధంగా పుష్ప 2కి టికెట్ ధరలు పెంపు, అదనపు షోలకు అనుమతి ఇచ్చామని, అయితే సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ చనిపోతే చిత్ర పరిశ్రమ సైలెంగ్ ఉండటంతో తాను సీరియస్ యాక్షన్ తీసుకోవలసి వచ్చిందన్నారు.. ఈ సమయంలో సంధ్య థియేటర్ సంఘటన వీడియోను సినీ ప్రతినిధులకు చూపించారు రేవంత్ఇదే సమయంలో సినీ ఇండస్ట్రీ పెద్దలకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో.. తెలంగాణ రైజింగ్ లో సినీ ఇండస్ట్రీకి సోషల్ రెస్పాన్సిబులిటీ ఉండాలని.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయాలని సూచించారు. మహిళా భద్రత క్యాంపెయిన్ విషయంలో చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక తెలంగాణ రాష్ట్రంలోని టెంపుల్ టూరిజం, ఏకో టూరిజంలను ప్రమోట్ చేయాలని.. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం కావాలని సూచించారు సీఎం .తెలుగు సినిమా ఇండస్ట్రీకి ప్రభుత్వం నుంచి భరోసా ఉంటుందని.. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని.. ఎవరికీ ఎలాంటి ఆందోళనలు వద్దని స్పష్టం చేశారు. ఇదే సమయంలోనే ప్రభుత్వం తరపున సామాజిక కోణంలో సహకరించాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. అలాగే ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా తెలంగాణలో మరింత విస్తరించాలని కోరుకుంటున్నామన్నారు రేవంత్.. అందుకు అవసరమైన సహకారం తమ నుంచి ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని వేస్తామని చెప్పారు. ఇక చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు దిల్ రాజు ను ఎఫ్ డి సి ఛైర్మన్ గా నియమించామన్నారు.

# సరికొత్త ఒరవడిని క్రియేట్ చేసిన రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...**

సిరిసిల్ల జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. వారికి ఉపాధి కల్పించడానికి ఈ పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసింది. దీనికోసం రెండున్నర కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ పెట్రోల్ బంకును సిరిసిల్ల పురపాలక పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో ఏర్పాటు చేసింది..ఈ పెట్రోల్ బంక్ లో ఒక ట్రాన్స్ జెండర్, 24 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. దానికంటే ముందు వీరికి పెట్రోల్ బంక్ నిర్వహణలో శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం ఉదారమైన నిర్ణయం తీసుకోవడంతో వీరికి ఆర్థికంగా స్థిరత్వం లభించింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ప్రభుత్వం ఉపాధి కల్పించడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. బంక్ మేనేజ్మెంట్లో శిక్షణ ఇచ్చి.. ఉద్యోగం ఇవ్వడం పట్ల వారు ఉబ్బి తబ్బిబవుతున్నారు. తమకు జీవనోపాధి కలిగించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం గొప్పగా ఉందని దివ్యాంగులు చెబుతున్నారు. తమలాంటి వారికోసం ఇలాంటి ఆలోచన చేయడం ఆనందంగా ఉందని వారు వివరిస్తున్నారు. పెట్రోల్ బంక్ లో ఉద్యోగం చేయడం వల్ల తమకు నెలకు 18 దాకా వేతనం వస్తుందని దివ్యాంగులు చెబుతున్నారు. కేవలం సిరిసిల్లలో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ట్రాన్స్ జెండర్లకు, దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆయా జిల్లాల అధికారులతో ప్రయత్నాలు చేస్తోంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో పట్టుదలతో ఉండడంతో అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. త్వరలో రాష్ట్ర మొత్తం దివ్యాంగులతో, ట్రాన్స్ జండర్లతో పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మొత్తంగా ఈ విప్లవాత్మక నిర్ణయం ద్వారా సమాజంలో అన్ని వర్గాల వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని సంకేతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం

## సిపిఐ జిల్లా నేత,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

కోరుట్ల,: శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు..గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి. ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా పలువురు సిపిఐ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు..జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందని అన్నారు.హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు వంచిందన్నారు ఈ పోరాటగటం చరిత్రలో నిలిచిందన్నారు..1952లో మొదటిస్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్సభ స్థానంలోపోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సాధించ బడిందన్నారు... నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.. ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు..ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, ఉస్మాన్, ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు, సాంబార్, మహేష్ ,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీకృష్ణ ,సమీర్, గుండేటి పోశెట్టి, దాసరి మనోహర్, ఎస్ కే చాంద్, పాషా తదితరులు పాల్గొన్నారు..

### ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

**మొదటిపేజీ తరువాయి...**

ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

### 17 మంది బాలబాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు

**మొదటిపేజీ తరువాయి...**

వారు అసాధారణమైన పనులతో అద్భుతమైన విజయాలు సాధించా రని, అపరిమితమైన సామర్థ్యాలను కలిగి ఉన్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా పలువురు చిన్నారులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ప్రతిభావంతులైన చిన్నారులకు అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించడం మన సాంప్రదాయంలో ఒక భాగమని అన్నారు. ఈ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేయాలని ఉద్ఘాటించారు. 2047లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న తరుణంలో ఈ అవార్డు గ్రహీతలు దేశంలో వివేకవంతులైన పౌరులుగా నిలుస్తారని అన్నారు. ఇటువంటి ప్రతిభావంతులైనబాలబాలికలు అభివృద్ధి చెందిన భారత్‌కు నిర్మాతలుగా నిలుస్తారని అన్నారు.

# అదిలాబాద్ జిల్లాల్లో పులి భయం..



తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు మరోసారి పెద్ద పులి భయం పట్టుకుంది. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ గ్రామంలో పెద్ద పులి ఒక మహిళపై దాడి చేసి హతమా ర్చింది. పులి దాడిలో తీవ్ర గాయాలపాలైన కవీట్ పేట్ కు చెందిన మహిళ మృత్యువాత పడింది. కొమురంభీమ్ జిల్లాలో వరుసగా మనుషులు, పశువులపై దాడి చేస్తున్న పెద్ద పులిగా అధికారులు భావిస్తున్నారు.రీసెంట్ గా ఇదే పులి మాకోడి రైల్వే స్టేషన్ సమీపం నుంచి మహారాష్ట్ర వైపు నుండి తెలంగాణలోకి పులి ప్రవేశించింది. ఉడికిలి మీదుగా వెంపల్లి చీలపల్లి అటవీ ప్రాంతంలో రెండు రోజుల పాటు ఈ పెద్ద పులి సంచరించింది. పులి సంచారానికి సంబంధించి పాదముద్రలను అధికారులు గుర్తించారు. పెద్ద పులి మళ్లీ చీలపల్లి వెంపల్లి అటవీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర సరిహద్దు

**మొదటిపేజీ తరువాయి...**

దాటి నిన్న మహిళను హతమార్చింది. అదే ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు మహారాష్ట్రకు చెందిన అధికారులు చెబుతున్నారు.పులి మళ్లీ ఎప్పుడన్నా ఇదే ప్రాంతం నుంచి తిరిగి ఉడికిలి మీదుగా కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ వైపు వచ్చే అవకాశాలు ఉన్నాయని అటవీ శాఖకు సంబంధించిన అధికారులు ఒక అంచనాకు వస్తున్న పరిస్థితి. మొత్తంగా ఇదే పెద్ద పులి గత రెండున్నర నెలలుగా చాలా గ్రామాల ప్రజలను భయాందోళనకు గురి చేసిన పరిస్థితి ఉంది.వెంటనే అటవీ శాఖ అధికారులు ఈ పులిని పట్టుకోవాలని చాలా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది. కొన్నాళ్లు పశువులపై దాడి చేసిన పులి.. ఇప్పుడు మనుషులపై దాడి చేసి హతమారుస్తోంది. ఇప్పటికే కాగజ్ నగర్ డివిజన్ లో ఓ మహిళ పులి దాడిలో మృత్యువాత పడింది. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తాజాగా మహారాష్ట్ర బోర్డర్ లో మహిళను పులి హతమార్చడం తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది.పులి భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. వ్యవసాయ పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పొలాల్లో పత్తి, కంది ఏరడానికి మనుషులు, కూలీలు లేక రైతులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# ఏజెన్సీ ప్రాంతాలపై పవన్ ఫోకస్

**మొదటిపేజీ తరువాయి...**

ఆదివాసీలను ప్రయాణ కష్టాల నుంచి బయట పడేయడానికి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు డోలీల్లో ప్రయాణించే కష్టాలను తీరుస్తానని ప్రకటించారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల్లో జోరు వానలో సైతం పర్యటించడం, స్వయంగా నడుస్తూ బురదలో కొండలు ఎక్కడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. ఇంతవరకు ఎన్నికల సమయంలో తప్ప గెలిచిన తరువాత ఏ ఒక్క నాయకుడు ఆ గిరి శిఖర గ్రామల వైపు కన్నెత్తి చూడలేదంటే అతిశయోక్తి కాదు. కానీ పవన్ కళ్యాణ్ దానికి బ్రేక్ చేశారు. తన మార్క్ చూపించే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలలో పవన్ మరోసారి చర్చనీయాంశమయ్యారు. నిజానికి పవన్ పర్యటించిన ఆయా గ్రామాలు రాజకీయంగా అప్పుడు కాంగ్రెస్‌కు, ఇపుడు వైసీపీకి కంచుకోటలు.2024 ముందు ఎన్నికల ఫలితాలు కూడా అదే స్పష్టం చేశాయి. అరకు, పాడేరు, పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాలలో 2014, 2019 ఫలితాలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది . ఆయా సెగ్మెంట్లలో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. అంతెందుకు కూటమి ప్రభంజనంలో కూడా అరకు ఎంపి , అరకు, పాడేరు ఎమ్మెల్యే సీట్లు కూడా వైసీపీనే గెలుచుకుంది. మిగిలిన నియోజకవర్గాలలో కూటమి గెలిచినప్పటికీ గిరిజనం మాత్రం వైసీపీనే విశ్వసిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నది చరిత్ర చెప్తున్న వాస్తవం. గబ్బర్ సింగ్ అభివృద్ధి మంత్రంతో గిరిజన తండాల్లో అడుగుపెట్టాడు.. పవన్ కళ్యాణ్ సాదా సీదాగా పర్యటిస్తే ఏముంది. ముందు మన లెక్క ఎంటో చూపిస్తే తరువాత ఓట్ల లెక్క తేల్చువచ్చు అనే ధోరణిలో ఉన్నారట జనసేనాని .. అందుకే ఏళ్ల కొద్ది పాతుకుపోయిన డోలీ మోతలకు చెక్ పెట్టాలని ప్లాన్ చేశారట . అభివృద్ధి మంత్రంతో గిరిజన మనసులను గెలవాలనే పట్టుదలతో ఉన్నారంట ఆయన.. రెండు నెలలకు ఒకసారి మూడు రోజులు గిరిజన గ్రామాల్లో మకాం అంటూ చేసిన ప్రకటన కూడా వారితో మమేకమవ్వడానికేనంట. మన మనిషి అని వారి చేతే అనిపించుకునేలా భవిష్యత్ ప్రణాళికలు రచిస్తున్నారట జనసేనాని. అల్లూరి సీతారామరాజుజిల్లాలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం ప్రసంగిస్తుండగా అభిమానులు ఉత్సాహంతో ఉరకలేశారు. సీఎం సీఎం అంటూ పలుమార్లు నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్ పట్ల తమ అభిమానం చాటుకున్నారు. వెంటనే పవన్ కళ్యాణ్ అభిమానులను వారించారు. అలా చేయవద్దని తానే ఇలా చేయిస్తున్నానని అనుకుని అవకాశం ఉందని, ఏపీకి ఎంతో అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆయనను మనమందరం గౌరవించాలంటూ తన రాజకీయ పరిణతి ప్రదర్శించారు. ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి అడగ్గానే 40 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు.. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలపడం విశేషం.ఏజన్సీ ప్రాంతాల్లో పవన్ పర్యటన, రెండు, మూడు నెలలకు ఒక సారి అక్కడకి వస్తానని ప్రకటించడం, పొత్తు ధర్మన్ని గౌరవిస్తూ మాట్లాడం వెనుక ఆయనకు స్పష్టమైన రాజకీయ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి మన్యం, అల్లూరి జిల్లాలలోజనసేనను వైసీపీప్లేస్‌లోరీప్లేస్ చేయాల న్నదే జనసేనాని స్కెచ్ అంటున్నారు. ఎలాగో పదేళ్ళు కూటమే అధికారంలో ఉంటుందని పవన్ నమ్మకంతో ఉన్నారు. ఆ క్రమంలో గిరిజన ప్రాంతాలలో జనసేన ఎక్కువ సీట్లు అడగడానికి ఆస్కారం ఉంటుందనే ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారంట.పవన్ వ్యూహాలు పవన్‌కి ఉండవచ్చు.. మరి ఆయా ప్రాంతాల్లో ఆకట్టుకొనే నాయకులెక్కడ? అంటే ప్రస్తుతానికి సమాధానం కనిపించడం లేదు. ఇప్పటికీ ఆ నియోజకవర్గాలలో చెప్పుకోదగిన నాయకుడు కనిపించడం లేదు. తాజాగా మన్యం జిల్లాల్లో పవన్ పర్యటనలో అందరూ విజయనగరం నాయకులే దర్శనమిచ్చారు. తప్ప మన్యం జిల్లాకి చెందిన నాయకులు పెద్దగా కనిపించలేదు? చూడాలి మరి గిరిజనం మైండ్ సెట్ మార్చే పనిలో పడిన జనసేనాని.. దాంతో పాటు నాయకులను ఎలా తయారు చేస్తారో?

# కామారెడ్డి జిల్లాలో కలకలం

**మొదటిపేజీ తరువాయి...**

అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్చాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబు ల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్చాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

### అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

**మొదటిపేజీ తరువాయి...**

ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

### మహా కుంభమేళాలో మోడీ, యోగిలపై దాడిచేస్తాం..

**మొదటిపేజీ తరువాయి...**

ఈమేరకు బెదిరింపులతో అతడు ఒక వీడియోను విడుదల చేశాడు. చనిపోయిన ఖలిస్థానీ ఉగ్రవాదుల కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని పన్నూ ప్రకటించాడు. మహా కుంభమేళాలలో షాహి స్నానాలకు శుభప్రదమైన జనవరి 14, 29, ఫిబ్రవరి 3 తేదీల్లో దాడులు చేస్తామన్నాడు. ఆ రోజుల్లో ప్రధాని మోడీ, సీఎం యోగి ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించే అవకాశం ఉందని గురుపత్వంత్ సింగ్ పన్నూ తెలిపాడు. దీనిపై అఖాడా పరిషత్ తీవ్రంగా స్పందించింది. సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా పన్నూ వ్యాఖ్యలు ఉన్నాయని పేర్కొంది. "పన్నూ లాంటి వాళ్లు మహాకుంభ మేళాలోకి అడుగు పెట్టాలని భావిస్తే కాచుకోండి. అలాంటి వాళ్లను తన్ని తరిమేస్తాం. మేం అలాంటి ఉగ్రమూకలను చాలామందిని చూశాం" అని అఖిల భారతీయ అఖాడా పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పురి కౌంటర్ ఇచ్చారు. "మహా కుంభమేళాలో సిక్కులు, హిందువులు కలిసికట్టుగా పాల్గొంటారు. సనాతన సంప్రదాయాలను సజీవంగా ఉంచిన ఘనత సిక్కులదే" అని ఆయన చెప్పారు. హిందూ ధర్మంతో పాటు సిక్కులలోనూ నాగా సాధువులు ఉన్నారని మహంత్ రవీంద్ర పురి తెలిపారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.